వస్త్ర పరిశ్రమపై జీఎస్టీ తొలిగించాలి


వేములవాడ: మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, జనవరి 18: వస్త్ర పరిశ్రమపై జీఎస్టీ తొలగించి మాట్లాడాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కు హితవుపలికారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వస్త్ర పరిశ్రమపై ఎంపీ లేఖ రాయడాన్ని తప్పుపడుతూ గురువారం వేములవాడలో మాట్లాడారు. 2004 సిరిసిల్లలో టెక్స్‌టైల్ పార్క్ తీసుకొచ్చి వస్త్ర పరిశ్రమ అభివృద్ధి పరిచింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. టీడీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సిరిసిల్లకు ప్రత్యేక ప్యాకేజ్ అందించారన్నారు. మరో నాలుగు నెలల్లో పదవి కోల్పోతున్న ఎంపీ కేంద్రం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని విమర్శించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోసమే బీజేపీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీగా, రాష్ట్ర అధ్యక్షుడిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న బండి చాతనైతే వస్త్ర పరిశ్రమ మీద ఉన్న జీఎస్టీని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి పాదయాత్రలోనే నేతన్నలతో మాట్లాడి కార్మికుడే ఓనర్ అయ్యే పథకాన్ని తీసుకవస్తామని చెప్పారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు రమేశ్, రాకేశ్, కృష్ణాగౌడ్, రాంబాబు, శ్రీనివాస్, ఉమేందర్, శ్రీధర్, చిలివేరి శ్రీనివాస్‌గౌడ్, శ్రావణ్, రెగ్జిన్ శ్రీనివాస్, జమున, సాయి ఉన్నారు.

స్వర్ణకారులకు అండగా ఉంటాం

స్వర్ణకారులకు ఏ ఇబ్బంది వచ్చినా తాను అండగా ఉంటానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఏర్పాటుచేసిన స్వర్ణకారుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందిస్తానని హామీ ఇచ్చారు. సంఘ భవనం కోసం రూ.5లక్షలు కేటాయిస్తానని చెప్పారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్ చారి, నాయకులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

రుద్రంగి, జనవరి 18: నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు, గ్రామస్తులు, నాయకులతో సమావేశం నిర్వహించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు, దవాఖాన, రోడ్లు, ప్రధాన రాహదారి వెంబడి సైడ్ డ్రైనేజీ నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రభలత, తాసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో శంకర్, ఎంపీవో సుధకార్ తదితరులు పాల్గొన్నారు.

సామర్థ్యాలను పెంచాలి

ఎల్లారెడ్డిపేట, జనవరి 18: విద్యార్థుల్లో చతుర్విధ సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలని డీఈవో రమేశ్‌కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం హరిదాస్‌నగర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మాట్లాడారు. ప్రతి నెలా మూడో శనివారం పేరెంట్స్‌తో సమావేశం నిర్వహించి వారి ముందు పిల్లలను చదివించాలని సూచించారు. ఇక్కడ హెచ్ఎం రామచంద్రం, ఉపాధ్యాయులు ఉన్నారు.

కిరాణాషాపులో చోరీ

ముస్తాబాద్, జనవరి 18: చీకోడులో ఎల్లమ్మ దేవాలయం సమీపంలోని చంద్రాగౌడ్ కిరాణా దుకాణంలో బుధవారం చోరీ జరిగింది. ఈ విషయంపై బాధితుడు పోలీసులకు సమాచారమివ్వగా వారు చేరుకొని వివరాలు సేకరించారు. గురువారం రాత్రి కూడా షాపులో దొంగలు పడి కిరాణాసామగ్రిని దొంగిలించినట్లు యజమాని తెలిపాడు.

జీఎస్టీ రద్దు చేయించని ఎంపీ

గంభీరావుపేట, జనవరి 18: కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ వస్త్రాలపై జీఎస్టీ రద్దు చేయించలేకపోయారని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎండీ హమీద్ విమర్శించారు. మండలకేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. గెలిచాక ఏడాదికోసారైనా మండలానికిరాని ఎంపీ పార్లమెంట్ ఎన్నికలు వస్తుండడంతో కులం, మతం పేరిట గ్రామాల్లో ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. నూలు వస్త్రాలపై పన్ను రద్దు చేయాలని గడిచిన ఐదేండ్లలో కేంద్ర ప్రభుత్వంతో ఒక్కసారైనా మాట్లాడని ఎంపీ ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొద్ది రోజులే ఉంటుందని జోస్యం చెప్పడం సిగ్గుచేటన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి, విండో డైరెక్టర్ రాజవీర్, నేతలు రామచంద్రారెడ్డి, ప్రభాకర్, తాజొద్దీన్, శనిగరం శంకర్ ఉన్నారు.

ఇబ్బంది లేండా చూడాలి

వేములవాడ, జనవరి 18: కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా రిజిస్ట్రార్ ప్రవీణ్ కుమార్ సూచించారు. గురువారం వేములవాడలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించి మాట్లాడారు. సాంకేతిక ఇబ్బంది లేకుండా నాణ్యమైన సేవలందించాలని సిబ్బందికి సూచించారు. సబ్‌రిజిస్ట్రార్ సురేంద్రబాబు ఉన్నారు.

గంజాయి అమ్ముతున్న ఒకరి అరెస్ట్

వేములవాడ రూరల్, జనవరి 18: నాంపెల్లిలో గంజాయి అమ్ముతున్న నాగరాజును గురువారం అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ కరుణాకర్ పేర్కొన్నారు. అతని వద్ద 290 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించామన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి

వేములవాడ రూరల్, జనవరి 18: హాస్టల్ విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. గురువారం అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్‌తో పాటు తిప్పాపూర్ బీసీ మహిళా కాలేజీ, మైనార్టీ పాఠశాలను అదనపు కలెక్టర్ గౌతమితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్ రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థుల హాస్టల్ గదులను, వంట రూంను పరిశీలించారు. దుప్పట్లు, గీజర్ సౌకర్యం ఉందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మైనార్టీ పాఠశాలలో విద్యుత్ అంతరాయం ఉందని, హాస్టల్ సమీపంలో ఆర్టీసీ బస్సులు ఆపడం లేదని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే పరిష్కరిస్తాని చెప్పారు.

రాజేశ్వర్‌రావుకు కేటీఆర్ ఆశీర్వాదం

సిరిసిల్ల రూరల్, జనవరి 18: తంగళ్లపల్లి మండలం సారంపల్లికి చెందిన బీఆర్ఎస్‌వై చెన్నమనేని రాజేశ్వర్‌రావు తన పుట్టిన రోజు పురస్కరించుకుని కేటీఆర్‌ను కలిసి, ఆశీర్వాదం తీసుకున్నారు. ఇమ్మనేని అమర్‌రావు, సుంకటి రమేశ్ ఉన్నారు.

అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

ముస్తాబాద్, జనవరి 18: వినియోగదారులకు విద్యుత్ సమస్యలు కలుగకుండా గ్రామాల్లో అవసరం ఉన్న చోట అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామని సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి పేర్కొన్నారు. పోతుగల్ గ్రామంలో సెస్ నిధులతో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లను శుక్రవారం సర్పంచ్ తన్నీరు గౌతంరావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, ఏఎంసీ చైర్మన్ అక్క రాజు శ్రీనివాస్‌తో కలసి ప్రారంభించి మాట్లాడారు. మండలంలోని విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు సెస్ పాలకవర్గం అన్నిచర్యలు తీసుకుంటుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

జీపీ నిధుల వివరాలు ఇవ్వాలని వినతి

కోనరావుపేట, జనవరి 18: మర్తనపేట గ్రామపంచాయతీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన నిధుల వివరాలివ్వాలని మాజీ సర్పంచ్ తిరుపతిగౌడ్ ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీవో ఓదెల రామకృష్ణకు సమాచార హక్కు చట్టం కింద అందించాలని కోరారు. ఈ సందర్భంగా తిరుపతిగౌడ్ మాట్లాడుతూ 2019 నుంచి ఇప్పటివరకు జీపీ ఆదాయ వివరాలు, 14,15వ ఫైనాన్స్, ఎస్ఎఫ్‌సీ, ఈజీఎస్ నిధుల వివరాలు, వినియోగంపై పూర్తి వివరాలను అందించాలని కోరినట్లు తెలిపారు.

పంట పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తలు

బోయినపల్లి, జనవరి 18 : మండలంలోని మల్కాపూర్, బోయినపల్లి గ్రామాల్లో పంట పొలాలను జిల్లా ఏరువాక కేంద్రం (డాట్ సెంటర్) వ్యవసాయ పరిశోధనా స్థానం ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా పంటలను పరిశీలించి వరిలో మొగి పురుగు ను గుర్తించి రైతులకు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ మదన్‌మోహన్‌రెడ్డి, శాస్త్రవేత్తలు విజయభాస్కర్, ఉషారాణి, మధుకర్‌రావు, మండల వ్యవసాయాధికారి, సహాయ వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చందుర్తి,జనవరి18:మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్ కోరారు. గురువారం మండల విద్యా వనరుల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఫిబ్రవరి 4న జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి పద్మశాలి కల్యాణ భవనం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మధ్యాహ్న భోజన కార్మికులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

పెండింగ్ బిల్లులు మంజూరు చేసుకుందాం

గంభీరావుపేట, జనవరి 18: గ్రామాల్లో అభివృద్ధిచేసిన పనుల రికార్డులను అధికారులకు సమర్పించి పెండింగ్ బిల్లులను మంజూరు చేసుకుందామని ఎంపీపీ వంగ కరుణ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సర్పంచులు చేపట్టిన పనుల బిల్లులు పెండింగ్‌లో ఉంటే రికార్డులను శాఖల వారీగా అధికారులకు సమర్పించాలన్నారు. సర్పంచుల పదవీ కాలం ముగియనుండడంతో వారిని ఎంపీపీ, ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఇక్కడ ఎంపీడీవో శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ నారాయణరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు అహ్మద్, వైస్ ఎంపీపీ లత, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు రాజేందర్, సర్పంచులు ఉన్నారు.

ఖేలో ఇండియా పోటీలకు ఎంపిక

కోనరావుపేట, జనవరి 18: తమిళనాడులోని కోయంబత్తూర్‌లో ఈ నెల 21వరకు జరిగే సౌత్ జోన్ ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్ ఉమెన్స్ పోటీలకు ఏగ్లాస్‌పూర్ క్రీడాకారులు ఎంపికైనట్లు కోచ్ అక్కినపెల్లి వినోద్ తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగగా రాష్ట్రం నుంచి 46 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు వెల్లడించారు. ఇందులో జిల్లా నుంచి పసూల జెస్సికా (39 కేజీలు), నూకల సుదీప్తి (33 కేజీల) విభాగాల్లో పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులను డీవైఎస్‌వో రాందాస్, ఎస్జీఎఫ్ సెక్రటరీ ప్రభాకర్ అభినందించారు.

నాబలగం, బలం మీరే..

రాజన్న సిరిసిల్ల, నమస్తే తెలంగాణ, జనవరి 18: నా బలగం, బలం మీరేనని ఎంపీ బండి సంజయ్ పేర్కొన్నారు. గురువారం సిరిసిల్లలో నిర్వహించిన పార్లమెంటరీ నియోజకవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మార్గ నిర్దేశనం చేయడానికి ఈ నెల 28న కరీంనగర్‌కు అమిత్‌షా రానున్నారని తెలిపారు. సమావేశంలో బీజేపీ జిల్లా కమిటీల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ముందుండాలి

- ఎస్పీ అఖిల్ మహాజన్

కోనరావుపేట, జనవరి 18: ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌ను గురువారం సందర్శించి కేసుల రికార్డులు, పట్టుకున్న వాహనాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించకుండా ఫిర్యాదులను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో అక్రమంగా ఇసుక, కలప రవాణా చేస్తున్న వారిపై దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ట్రైనీ ఐపీఎస్ రాహుల్‌రెడ్డి, చందుర్తి సీఐ కిరణ్‌కుమార్, ఎస్ఐ ఆంజనేయులు ఉన్నారు.

కోనరావుపేట ఠాణాలో తనిఖీ చేస్తున ఎస్పీ అఖిల్ మహాజన్

నేడు చిత్రలేఖనం పోటీలు

తెలంగాణ చౌక్, జనవరి18: జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల్లో శుక్రవారం మాదకద్రవ్యాల నిర్మూలనపై జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలల్లోని యాంటీ డ్రగ్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పోటీల్లో ప్రతిభచూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి

ఎల్లారెడ్డిపేట: మాట్లాడుతున్న ఆర్డీవో ఆనంద్‌కుమార్

ఎల్లారెడ్డిపేట, జనవరి 18: 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని ఆర్డీవో ఆనంద్‌కుమార్ బీఎల్‌వోలకు సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఓటరు నమోదు ప్రక్రియపై బీఎల్‌వోలకు అవగాహన కల్పించారు. తహసీల్దార్ జయంత్‌కుమార్, ఎంపీడీవో చిరంజీవి, బీఎల్‌వోలు ఉన్నారు.

అర్హులందరూ ఓటు నమోదు చేసుకోవాలి

రుద్రంగి, జనవరి 18: అర్హులందరూ ఓటు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ శ్రీలత అన్నారు. గురువారం మండల కేంద్రంలో రెవెన్యూ, బూత్ లెవల్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు లేని వారు ఓటు హక్కు నమోదు చేసుకోవడంతో పాటు జాబితాలో పేర్లు తప్పులుంటే సవరించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటు హక్కు నమోదు కోసం తమ బూత్ పరిధిలోని బీఎల్‌వోలు, తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితో పాటు బూత్ లెవల్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

యువతకు ఓటు హక్కు కల్పించాలి

ముస్తాబాద్, జనవరి 18: అర్హులైన యువతకు ఓటు హక్కు కల్పించాలని తహసీల్దార్ గణేశ్ పేర్కొన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం బీఎల్‌వోలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మండలంలో ఓటరు ప్రక్రియ ముమ్మరంచేసి అర్హులైన వారందరినీ ఓటరు జాబితాలో చేర్చాలన్నారు. ఎంపీడీవో రమాదేవి, సూపరింటెండెంట్ శ్రీనివాస్ ఉన్నారు.

రాముడి పాదుకలకు రాజన్న ఆలయంలో పూజలు

వేములవాడ టౌన్, జనవరి 18: అయోధ్యలోని రాములవారి సన్నిధానంలో ఈ నెల 7న పూజలు నిర్వహించిన పాదుకలను చిలకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సురేశ్ ఆత్మారామ్ రాజన్న ఆలయానికి తీసుకురాగా గురువారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు పాదుకలతో వచ్చిన వారికి స్వాగతం పలికారు. ఈ నెల 22 న అయోధ్య రామ మందిరంలో ఈ పాదుకల ప్రతిష్ఠాపన జరుగుతుందని చిలుకూరి బాలాజీ అర్చకులు తెలిపారు. ఇక్కడ ఆలయ పర్యవేక్షకుడు తిరుపతిరావు, ఇన్‌స్పెక్టర్ అశోక్ తదితరులు ఉన్నారు.

రాములోరి పాదుకలతో ప్రదక్షిణ చేస్తున్న అర్చకులు

రాజన్న సేవలో రూరల్ డెవలప్‌మెంట్ అడిషనల్ కమిషనర్

వేములవాడ రాజరాజేశ్వరస్వామివారిని మినిస్టర్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అడిషనల్ కమిషనర్ ఢిల్లీ శాఖాధికారి సీపీ రెడ్డి దర్శించుకుని కోడెమొక్కు చెల్లించుకున్నారు. వారికి అర్చకులు ఆశీర్వచనం చేయగా, ఆలయ ప్రొటోకాల్ పర్యవేక్షకుడు శ్రీరాములు స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. రూరల్ డెవలప్‌మెంట్ జిల్లా అధికారి శ్రీనివాస్, ఆలయ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ ఉన్నారు.

శివరాత్రి జాతర ఏర్పాట్ల పరిశీలన

మార్చి 8 న జరిగే శివరాత్రి జాతర ఏర్పాట్లను ఆలయ ఈఈ రాజేశ్ పరిశీలించారు. మేడారం జాతరకు వెళ్లే ముందు భక్తులు రాజన్నను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తున్న క్రమంలో భక్తులు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఈఈ తెలిపారు. పందిళ్లు, నీటి వసతి, తాత్కాలిక మరుగుదొడ్ల పనులను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. డీఈ మధు రఘునందన్, ఏఈలు నాగరాజు, రాంకిషన్‌రావు, వివేక్ పాల్గొన్నారు.

సాధన చేసిన వారే రాణిస్తారు

ముస్తాబాద్, జనవరి 18: సాధన చేసిన వారే రాణిస్తారని జనపాల సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జనపాల శంకరయ్య పేర్కొన్నారు. ఆవునూర్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం లక్ష్మణ్ అధ్యక్షతన 2023లో పదోతరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు అందిస్తున్న ప్రోత్సాకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభాశక్తిని వెలికితీయడానికి జనపాల శంకరయ్య అందిస్తున్న ప్రోత్సాహకం అభినందనీయమన్నారు. అనంతరం ప్రథమ స్థానంలో నిలిచిన సంతోష్‌కు రూ.3వేలు ద్వితీయ స్థానంలోని దుర్గాభవానికి రూ.15 వందలు, వెన్నెలకు రూ.15 వందలు, మెమెంటో శాలువాలతో సత్కరించారు. సర్పంచ్ కల్యాణి, ఎంపీటీసీ లలిత, నారాయణ, లక్ష్మణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కోనరావుపేట, జనవరి 18: నిమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009-10లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు గురువారం పాఠశాల ఆవరణలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఒకరినొకరు యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అలనాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఇక్కడ విద్యార్థులు చిగుర్ల వెంకటేష్, సుతారి దేవకిషన్, పూర్ణచందర్, రాజు, ప్రవీణ్, స్వామి, మమత, శ్రీవాణి, రేఖ, లత తదితరులు పాల్గొన్నారు.

మండెపల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సిరిసిల్ల రూరల్, జనవరి 18: తంగళ్లపల్లి మండలం మండెపల్లిలోని జడ్పీహెచ్ఎస్‌లో 2001-2002 విద్యా సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు గురువారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకొన్నారు. 22 ఏళ్ల తర్వాత ఒకచోట కలిసి, గత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఈ సందర్భంగా అలనాటి గురువులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణారెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్ కుమార్, సత్యం, దేవయ్య, విష్ణుతోపాటు పూర్వ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కలెక్టరేట్, జనవరి 18: తెలంగాణ పద్మశాలీ ఉద్యోగుల సంఘం కరీంనగర్ జిల్లా 2024 క్యాలెండర్‌ను ఎక్సైజ్ సూపరింటెండెంట్ సామల పంచాక్షరి గురువారం ఎస్‌డీసీ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు గంగయ్య, డీఆర్‌డీవో శ్రీనివాస్, వ్యవసాయాధికారి భాస్కర్, జౌళి శాఖ ఏడీ సాగర్, టీపీయూఎస్ ఎల్లారెడ్డిపేట ఎంపీడీవో చిరంజీవి, చందుర్తి తహసీల్దార్ శ్రీనివాస్, కోశాధికారి శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, అసోసియేట్ అధ్యక్షుడు రవి, అమిత, నవీన్, సాయికృష్ణ, ప్రైమరీ సభ్యులు, సీసీ టు అడిషనల్ కలెక్టర్ వెంకటరమణ, డీటీ అరవింద్, ఏపీవో అరుణ, సబిత పాల్గొన్నారు.

రుద్రంగి ఎస్ఐగా అశోక్ బాధ్యతల స్వీకరణ

రుద్రంగి, జనవరి 18: రుద్రంగి మండల ఎస్ఐగా అశోక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ రాజేశ్ ఏఆర్‌కు బదిలీ కాగా చందుర్తిలో విధులు నిర్వహించిన ఎస్ఐ అశోక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు మండల ప్రజలు సహకరించాలని కోరారు.

సెస్ చైర్మన్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు

సిరిసిల్ల రూరల్, జనవరి 18:సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావును గురువారం తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేటకు చెందిన సింగిల్‌విండో డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, రామన్నపల్లెకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత ఆత్మకూరి చంటి యాదవ్ కలిశారు. కేటీఆర్ ఎమ్మెల్యేగా గెలిచినందుకు తిరుపతి వెళ్లి మొక్కుల చెల్లించుకున్న బండి దేవేందర్‌యాదవ్ ఆయనకు తిరుపతి లడ్డూను అందించారు. ఇక్కడ స్థానిక నేతలు ఉన్నారు.

బంద్ ఉపసంహరణ

సిరిసిల్ల టౌన్, జనవరి 18: వస్త్ర పరిశ్రమ బంద్‌ను నేటి నుంచి ఉపసంహరించుకున్నట్లు సిరిసిల్ల పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వ పెద్దలు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీతో బంద్‌ను ఉపసంహరించుకున్నట్లు తెలిపారు.

బాధిత కుటుంబాలకు కొండూరి పరామర్శ

లింగారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కొండూరి రవీందర్‌రావు

గంభీరావుపేట, జనవరి 18: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బాధిత కుటుంబాలను గురువారం నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పరామర్శించారు. మండల కేంద్రంలోని వార్డు సభ్యుడు లక్కిరెడ్డి రాజిరెడ్డి తండ్రి లింగారెడ్డి, నర్మాలలో బీఆర్ఎస్ నాయకులు అంజయ్య తల్లి ఎల్లవ్వ, బాలలక్ష్మి తల్లి సత్తవ్వ ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాలను కొండూరి పరామర్శించారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ నారాయణరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్, సర్పంచులు రాజు, సత్యం, నేతలు స్వామి, రాజేందర్, లింగం యాదవ్, వహీద్ ఉన్నారు.

గురుకులాల్